
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



సంగారెడ్డి 5 మెదక్

జిల్లాల వార్తలు

శనివారం 3 మే 2025



పెద్దచింతకుంట సమీపంలో చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన ప్రహరీని పరిశీలిస్తున్న నీటిపారుదలశాఖ అధికారులు

చెరువులు, కుంటల ఆక్రమణలపై ఇరిగేషన్ అధికారుల నజర్

నర్సాపూర్, మే 2 (ఆంధ్రజ్యోతి): చెరువులు, కుంటల పరిధిలో ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులపై నీటిపారుదల శాఖ అధికారులు విచారణ చేపట్టారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న నర్సాపూర్ ప్రాంతంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇతర ప్రాంతాలకు చెందినవారు ఇక్కడ భూములు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. దీంతో, దళారులు చెరువులు, కుంటల పరిధిలో ఉండే భూములను సైతం వదలడం లేదు. మండలంలో పలు గ్రామాల్లో వచ్చిన ఫిర్యాదులపై నీటిపారుదల శాఖ డీఈఈ బుచ్చిబాబు, ఏఈ మణిభూషణ్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. పెద్దచింతకుంట సమీపంలోని చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎకరా భూమి చుట్టూ ప్రహరీ నిర్మించినట్లు వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టి నోటీసు ఇచ్చారు. మాడాపూర్‌లోని పాపకుంట ఎఫ్‌టీఎల్‌లో, రామచంద్రాపూర్ సమీపంలో కట్టుకాలువ, కాగజ్‌మద్దూర్, జక్కపల్లి సమీపంలోని కుంటలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేసి ఆక్రమణలు జరిగినట్లు గుర్తించి నోటీసులు జారీ చేశామని చెప్పారు. సకాలంలో స్పందించకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



నాడు కళకళ.. నేడు వెలవెల

డి.ధర్మారం పెద్దచెరువు పర్యాటకానికి నిరాదరణ

తొంగిచూడని స్థానికులు 7

పోలీసు శాఖకు ఫైరింగ్ రేంజ్ కీలకం

ప్రమాదాలు జరగకుండా వినియోగించుకోవాలి : ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి 7

అన్ని క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభను చాటాలి

సమ్మర్ కోచింగ్ క్యాంపును సందర్శించిన నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి అర్బన్, మే 2 (ఆంధ్రజ్యోతి) : అన్ని క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభను చాటాలని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి సూచించారు. సంగారెడ్డిలోని అంబేడ్కర్ స్టేడియంలో జరుగుతున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో మంచి నైపుణ్యం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయస్థాయిలో రాణించేందుకు కృషిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి ఎం.ఖాసీంబేగ్, ఏఎంసీ వైస్ చైర్మన్ అశోకొరెడ్డి, నాయకులు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలోని అంబేడ్కర్ స్టేడియంలో విద్యార్థితో చెస్ ఆడుతున్న టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి



రైఫిల్‌ను ఎక్కుపెడుతున్న టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి

పదిలో పరుగు..

ఇంటర్‌లో వెనుకడుగు

మెదక్ జిల్లాలో ఫలితాల్లో ఎందుకీ వ్యత్యాసం?

మెదక్ అర్బన్, మే 2 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో మెదక్ జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తుండగా.. ఇంటర్మీడియట్‌లో వెనుకడుగు వేయడం ఆలోచింపజేస్తోంది. మొన్న విడుదలైన టెన్త్, ఇంటర్ ఫలితాలను పరిశీలిస్తే.. ఉత్తీర్ణత శాతంలో భారీ వ్యత్యాసాన్ని కలిగి ఉండడం తల్లిదండ్రులను కలవర పెడుతోంది.



పది ఫలితాలు ఇలా..

టెన్త్‌లో జిల్లా విద్యార్థులు 96.87 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లా వ్యాప్తంగా 10,370 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. 10,045 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. వీరిలో బాలురు 4791(95.94 శాతం)మంది, బాలికలు 5,254(97.73శాతం)మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాల్లో బాలుర కంటే బాలికలలే అధిక శాతం పాసయ్యారు. గతేడాది 92.90 శాతం ఉత్తీర్ణత సాధించారు. కిందటేడాది ఫలితాలతో పోల్చితే 3.97 ఉత్తీర్ణత శాతం పెరిగింది

114 స్కూళ్లలో 100 శాతం

మెదక్ జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పరిధిలో 225 పాఠశాలలుండగా.. 114 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. జెడ్పీహెచ్‌ఎస్ 60, ప్రైవేటు 28, కేజీబీవీలు 9, బీసీ వెల్ఫేర్ 4, మోడల్ 4, ట్రైబర్ వెల్ఫేర్ 3, సోషల్ వెల్ఫేర్ 3, రెసిడెన్షియల్ 2, మినీ రెసిడెన్షియల్ 1 ఒకటి చొప్పున పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ఇంటర్ ఫలితాలు ఇలా..

ఇంటర్ ఫస్టియర్ జనరల్ విభాగంలో మొత్తం 5,519 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. 2587మంది (46.87శాతం), ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్మీడియట్ ఫలితాలు దిగజారిపోతున్నాయి. ప్రతి ఏటా జిల్లాలో ఉత్తీర్ణత శాతం తగ్గుతూ వస్తోంది. ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం మెరుగు ఉండగా.. ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలు మాత్రం క్షీణిస్తున్నాయి. ఎంతో అనుభవం గల ఆధ్యాపకులు ఉన్నప్పటికీ.. ఫలితాల సాధనంలో ఎందుకు పరుగులు పెట్టలేకపోతున్నాయనే ప్రశ్న తలెత్తుతోంది. లోపం ఎక్కడుంది...? ఎందుకు విద్యార్థులు చదువులో రాణించలేకపోతున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత రెండేళ్లుగా నమోదవుతున్న ఫలితాలను పరిశీలిస్తే.. మెదక్ జిల్లా చివరి స్థానంలో నిలుస్తోంది. రాష్ట్రస్థాయిలో జిల్లా అట్టడుగన నిలవడం ఆందోళన కలిస్తోంది.

తెలుగులో 173 మంది ఫెయిల్


పది తరగతిలో పరీక్షల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల లెక్క తప్పింది. ఎక్కువ మంది తెలుగు సబ్జెక్టులోనే ఫెయిల్ కావడం గమనార్హం. ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉన్నా కొంతమంది విద్యార్థులు మాతృబాష లోనూ తప్పారు. అత్యధికంగా ప్రథమ బాషలో 173 మంది అనుత్తీర్ణులయ్యారు. ఇంగ్లిష్‌లో 127, సైన్స్ 116, గణితంలో 106, సాంఘిక శాస్త్రంలో 34, చివరకు అత్తెసరు మార్కులతో పాసయ్యి ద్వితీయభాషలోనూ 22 మంది ఫెయిలయ్యారంటే అభ్యసనా సామార్థ్యాలకు, ఉపాధ్యాయుల బోధనకు అద్దంపడుతోంది.

ఓ సినిమాలో మోటార్ సైకిల్‌పై ఇసుకను బస్తాలో బీదర్‌కు తీసుకెళ్తున్న దొంగను పోలీస్ అధికారి అడ్డుకొని ప్రశ్నిస్తాడు. ఇసుకను బీదర్ దాకా తీసుకెళ్లి ఏం చేస్తావంటే చల్లడానికి అంటూ ఆ దొంగ వెటకారంగా సమాధానమిస్తాడు. ఇలా పలుమార్లు పోలీసులను తప్పుదారి పట్టించి తన పని తాను చేసుకుంటాడు.. ఇది సినిమాలో దందా.

సంగారెడ్డి మండలంలోని నక్కవాగు పరిసరాల్లో తయారవుతున్న ఫిల్టర్ ఇసుకను వందల లారీల్లో కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ టన్నుకు రూ.1,200 గిట్టుబాటు అవుతుండగా బీదర్‌లో రూ.2వేలు వస్తున్నాయి. గిరాకీ ఎక్కువగా ఉండడంతో ఇసుక కనిపించకుండా లారీలపై టార్పాలిన్లు కప్పి సరిహద్దులు దాటిస్తున్నారు. ఇది సంగారెడ్డి జిల్లాలో పోలీసులు, అధికారుల ముందే కొనసాగుతున్న దందా!

ఇసుక చల్లడం అనే పేరిట సినిమాలో దొంగ తెలివిగా మోటార్ సైకిళ్ల అక్రమ రవాణా చేస్తాడు. కానీ ఇక్కడ మాత్రం ఇతర వస్తువుల పేరిట ఇసుకను అక్రమంగా లారీల్లో రవాణా చేస్తున్నారు. వీటికి ఎలాంటి బిల్లులు ఉండవు. గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ సరిహద్దు దాటడమే టార్గెట్. కర్నాటక రాష్ట్రం బీదర్‌కు చేరగానే ఇక ఇసుక బేరం పెడతారు. ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికి విక్రయిస్తారు. అక్కడ ఇసుక కొరత ఉన్నందున ఈ ఫిల్టర్ ఇసుకనే కళ్లకు అద్దుకొని కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొంది.

నక్కవాగు పరిసరాల్లో ఫిల్టర్ ఇసుక నిల్వలు



బీదర్‌లో బేరం



ఫిల్టర్ ఇసుకను బీదర్‌కు తరలిస్తూ పట్టుబడిన లారీలు

- అక్రమంగా సంగారెడ్డి నుంచి ఫిల్టర్ ఇసుక రవాణా
- వందల లారీల్లో కర్ణాటకకు తరలింపు
- టన్నుకు రూ.800 లాభం
- అడ్డదారుల్లో బార్డర్ క్రాస్
- నామమాత్రంగా చెక్‌పోస్టులు
- అక్రమార్కులకు అధికారుల అండ
- వాటాలు పంచుతూ యథేచ్ఛగా వ్యాపారం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, మే 2: సంగారెడ్డి, కంది మండలాల్లో నక్కవాగు పరిసర గ్రామాలైన ఇస్మాయిల్‌ఖాన్‌పేట, దాసుగడ్డ తండా, హనుమాన్‌నగర్, ఆరుట్ల, ఎర్దనూరు, బ్యాతోలు, చిద్రుప్ప గ్రామాల్లో ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తున్నారు. నక్కవాగులో మట్టిని సేకరించి భారీ మోటార్లతో నీళ్లు చల్లి ఇసుకగా మారుస్తున్నారు. ఈ ఇసుకతో నిర్మించిన కట్టడాలు నాసిరకంగా ఉంటాయని హెచ్చరికలు వచ్చినప్పటికీ ఇసుక తయారీ మాత్రం ఆగడం లేదు. పలుమార్లు పోలీసులు తనిఖీలు చేసినా ఒకట్రెండు రోజులు సైలెంట్‌గా ఉండి ఆ తర్వాత మళ్లీ దందా ప్రారంభించడం షరామామూలైంది. గతంలో స్థానికంగానే ఇసుకను విక్రయించేవారు. కొంతకాలంగా అక్రమార్కులు రూటు మార్చారు. లాభాలు ఎక్కువగా వస్తుండటంతో బీదర్‌కు అక్రమంగా తరలించి విక్రయిస్తున్నారు. స్థానికంగా టన్ను రూ.1,200 చొప్పున టన్ను విక్రయిస్తే బీదర్‌లో రూ. 2వేలకు అమ్ముతున్నారు. ఇక్కడి కంటే టన్నుకు అదనంగా రూ.800 చొప్పున గిట్టుబాటు అవుతుంది. ఒక లారీలో 25 టన్నుల ఇసుకను నింపితే స్థానికంగా రూ.30వేలు వస్తుండగా.. బీదర్‌లో లారీకి రూ.50వేలు వస్తున్నది. దీంతో బీదర్ వైపే మొగ్గుచూపుతున్నారు.

దొరికితేనే దొంగలు..

నిత్యం వందల లారీల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నప్పటికీ ఎప్పుడో ఒక లారీని పట్టుకుంటున్నారు. గడిచిన 20 రోజుల్లో మునిపల్లి మండలం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద నాలుగు లారీలను పట్టుకున్నారు. ఈ లారీలకు ఎలాంటి బిల్లులు, పత్రాలు లేవు. సంగారెడ్డి, సదాశివపేట, మునిపల్లి, కోహీర్, జహీరాబాద్ పోలీసు నిఘా వ్యవస్థను దాటుతూ చివరగా బార్డర్ చెక్‌పోస్టు వద్ద గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ఎంచక్కా కర్ణాటకలో ప్రవేశిస్తున్నాయి. డయల్ 100, లేదంటే ఇతర పక్కా సమాచారం ఇచ్చినప్పుడు మాత్రమే ఈ ఇసుక లారీలు పోలీసులకు పట్టుబడుతున్నాయి. లేదంటే రైట్‌రైట్ అంటూ పరుగులు పెడుతున్నాయి. పోలీసులు సైతం చూసీచూడనట్లుగానే వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎవరి వాటా ఎంత?

సంగారెడ్డి నుంచి బీదర్‌కు ఇసుకను తరలిస్తున్న వ్యాపారులకు కాసులు కురుస్తున్నాయి. ఫిల్టర్ ఇసుకను తయారుచేయడం నిషేధం. కానీ అధికారుల నిర్లక్ష్యంతో ఇసుకను

మిగతా 8వ పేజీలో

కేంద్రాల్లో సౌకర్యాలు కరువు

- తూకం వేయడంలో అధికారుల నిర్లక్ష్యం
- ఇబ్బందులు పడుతున్న రైతులు

వెల్దుర్తి, మే 2 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడాల్సివస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాల కొరత వేధిస్తున్నది. వెల్దుర్తి మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 18, ఐకేపీ ఆధ్వర్యంలో 3, ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ధాన్యం నిల్వలు పేరుకుపోయినా పలుచోట్ల తూకం ప్రారంభించలేదు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వెల్దుర్తి మండలం కుకునూర్‌లో గత నెల 16న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఇప్పటి వరకు ఒక్క బస్తా ధాన్యం కూడా తూకం వేయలేదు. అకాల వర్షాలు కురుస్తున్నాయని ధాన్యం తడిసిపోతే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. తూకం ఎప్పుడు ప్రారంభిస్తారని నిర్వాహకులను అడిగితే వెల్దుర్తి సెంటర్‌కు తీసుకువెళ్లండని ఉచిత సలహా ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే 100 మందికి పైగా రైతులు కొనుగోలు కేంద్రానికి వడ్లు తీసుకువచ్చి వేచిచూస్తున్నారు. ఇప్పటికే మూడు వారాలు వేచిచూసిన పలువురు ధర్మారం, వెల్దుర్తి సెంటర్లకు తీసుకువెళ్తున్నారు. మరికొంత మంది ఓపిక నశించి ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తున్నారు.

సౌకర్యాలు కరువు

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎండలు మండుతున్నా కనీసం తాగునీరు కూడా అందుబాటులో ఉంచలేదు. టెంట్లు లేకపోవడంతో ఎండ వేడిమి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. లైట్లు లేక రాత్రివేళ కాపలాకు ఇబ్బందిపడుతున్నారు.



వెల్దుర్తి మండలం కుకునూర్‌లో కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యపురాశులు

అధికారుల నిర్లక్ష్యం



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కుకునూర్‌లో ఎంతో ఆర్భాటంగా కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. కానీ, సౌకర్యాలు కల్పించడం మర్చిపోయారు. ఇప్పటికే 100 మందికి పైగా రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి వేచి చూస్తున్నారు. హమాలీలు లేరని తూకం వేయడం లేదు.

- వెంకట్‌రెడ్డి, కుకునూర్

తూకం ఎప్పుడు ప్రారంభిస్తారో..



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు తూకం ప్రారంభించలేదు. వర్షం ఎప్పుడు కురుస్తుందోనని ఆందోళన చేందుతున్నాం. కేంద్రంలో ఎలాంటి సౌకర్యాలు లేవు. చాలామంది ఇప్పటికే పక్క ఊరిలోని కేంద్రానికి వడ్లను తరలించి అమ్ముకుంటున్నారు. ఇప్పటికైనా తూకం వేయడం ప్రారంభించాలి.

- రైతు ఎల్లం, కుకునూర్



సంగారెడ్డి నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఎస్పీ

రెవెన్యూ సదస్సులు నిర్వహించండి

కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశం

సంగారెడ్డి రూరల్, మే 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈ నెల 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి కలెక్టర్‌లతో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. భూ సేకరణ చేసిన భూముల వివరాలను అప్‌డేట్ చేయాలని, నీట్ ప్రవేశ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని సూచించారు. మంత్రితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులు టీమ్‌లు ఏర్పాటు చేసి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని సూచించారు.



నాగిరెడ్డి గూడెంలో వర్షానికి దెబ్బతిన్న టమాటా పంట

వాన బీభత్సం.. రైతు ఆగమాగం

- గుమ్మడిదల మండలంలో 110 ఎకరాల్లో పంట నష్టం
- నేలరాలిన వడ్లు, మామిడికాయలు
- కుళ్లిపోయిన కూరగాయల పంటలు
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లు



గుమ్మడిదలలో నేలరాలిన వడ్లను చూపిస్తున్న రైతు

గుమ్మడిదల, మే 2 (ఆంధ్రజ్యోతి) : గుమ్మడిదల మండలంలో గురువారం రాత్రి గాలి వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. గంటసేపు కురిసన గాలివానకు పంటలు నాశనమయ్యాయి. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు తడిసిపోయాయి. మామిడికాయలు రాలిపోయాయి. విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. నాగిరెడ్డి గూడెంలో వర్షానికి కరెంటు స్తంభం చెట్లు కూలిపోయాయి. గాలివాన బీభత్సానికి నష్టపోయిన పంటలను శుక్రవారం వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, హర్టికల్చర్ అధికారి అనూషరెడ్డి తదితరులు పరిశీలించారు. వర్షానికి దాదాపు 100 ఎకరాల్లో వరి, పదెకరాల్లో కూరగాల పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు వెల్లడించారు. నివేదికను జిల్లా వ్యవసాయ అధికారులకు పంపినట్లు తెలిపారు. రైతులకు తగు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతుకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం అందించి ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మనస్తాపంతో భర్త మృతి

చేగుంట, మే 2 (ఆంధ్రజ్యోతి): భార్య కాపురానికి రాకపోవడంతో మనస్తాపానికి గురై భర్త ఆత్మహత్యచేసుకున్నాడు. ఈ సంఘటన చేగుంట మండల పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..బీహార్ రాష్ట్రం వైశాలి జిల్లా క్రైజు గ్రామానికి చెందిన నందులాల్ చౌదరి(28) చేగుంట జీవిక పరిశ్రమల్లో కార్మికుడిగా పని చేసేవాడు. అతడికి ఏడాది క్రితం వివాహమైంది. భార్య కాపురానికి రాకపోవడంతో తరచూ బాధపడుతూ ఉండేవాడు. మనస్తాపంతో చందులాల్ జీవిక పరిశ్రమలోని లేబర్ రూమ్‌లో ఉరేసుకున్నాడు. చౌదరి బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ములుగు, మే 2 (ఆంధ్రజ్యోతి): ములుగు మండలం బస్వాపూర్ గ్రామ శివారులో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైనట్లు గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం బస్వాపూర్ గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తిపై ఎవరో పెట్రోల్ పోసి కాల్చి చంపినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మీ చుట్టుపక్కల మీ గ్రామంలో ఎవరైనా తప్పిపోయినట్లు సమాచారం ఉంటే వెంటనే గజ్వేల్ రూరల్ సీఐ(8712667336), ఎస్ఐ(9440552391)కు తెలియజేయాలని కోరారు.

పడకేసిన పట్టణ ప్రణాళిక

- తెల్లాపూర్, అమీన్‌పూర్ మున్సిపాలిటీల్లో ఇన్‌చార్జి టీపీవోలు
- పనిభారంతో కాంట్రాక్ట్ సిబ్బందితో కార్యకలాపాలు
- కాలనీలు, విలీన గ్రామాల్లో అంతా వారే



తెల్లాపూర్ మున్సిపాలిటీ కార్యాలయం

రామచంద్రాపురం టౌన్ మే 2 (ఆంధ్రజ్యోతి) : నగర శివారు పటాన్‌చెరు నియోజకవర్గం పట్టణీకరణ వైపు వేగంగా దూసుకెళ్తుంది. గతంలో అమీన్‌పూర్, తెల్లాపూర్, ఐడీఏ బొల్లారంలు మున్సిపాలిటీలుగా ఏర్పాటు కాగా ఇటీవల ఇస్నాపూర్, గడ్డపోతారం, గుమ్మడిదలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేశారు. ఈ బల్దియాల్లో సిబ్బంది నియామకం ఇంకా పూర్తిస్థాయిలో చేపట్టలేదు. ప్రధాన పాత్ర పోషిస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం(టీపీవో)లోనూ రెగ్యులర్ ఉద్యోగులు లేక నిర్లక్ష్యానికి గురవుతున్నది. ఇన్‌చార్జి టీపీవోలు వారి తరఫున కాంట్రాక్ట్ సిబ్బందిని నియమించుకుని పనిచేయాల్సి వస్తుంది.

అంతా ఇన్‌చార్జులే

మున్సిపాలిటీల్లో ఆస్తులకు చెందిన ప్రతీ చిన్నపాటి సమస్యకు టీపీవోలు పరిష్కార కర్తలుగా వ్యవహరిస్తారు. అయితే, మున్సిపాలిటీల్లో రెగ్యులర్ టీపీవోలు లేకపోవడం శాపంగా మారింది. ఇన్‌చార్జిలుగా టీపీవోలు పనిభారంతో మున్సిపాలిటీల్లో ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నారు. జహీరాబాద్ టీపీఎస్ మహేష్ తెల్లాపూర్, ఇస్నాపూర్ మున్సిపాలిటీలకు ఇన్‌చార్జిగా వ్యవహరించేవారు. ఇటీవల ఆయన టీపీవోగా ప్రమోషన్‌పై వికారాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. అలాగే, అమీన్‌పూర్ టీపీవోగా ఉన్న పవన్ తాండూరు ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్నారు. ఆయన అమీన్‌పూర్‌తో పాటు ఐడీఏబొల్లారం, పరిగి మున్సిపాలిటీలకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. అలానే రామగుండం పురపాలక సంఘంలో పని చేసి బదిలీపై వచ్చిన సంజన గడ్డపోతారం, గుమ్మడిదల, మేడ్చల్ జిల్లాలోని దుండిగల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల్లోనూ టీపీవోగా పనిచేస్తున్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులే శరణ్యం

టీపీవోలు ఇన్‌చార్జిలుగా వ్యవహరించడం వల్ల స్థానికంగా ఇబ్బందులు కలుగకుండా కాంట్రాక్ట్ బేసిస్ మీద సిబ్బందిని నియమించుకుంటున్నారు. అమీన్‌పూర్ పురపాలక సంఘంలో 250పైచిలుకు కాలనీలతో పాటు 10 గ్రామాలు ఉన్నాయి. ఇన్‌చార్జి టీపీవో వారానికి రెండు రోజులు మాత్రమే సమయాన్ని కేటాయిస్తున్నారు. పూర్తిస్థాయి విధులు నిర్వర్తించడానికి అదనంగా 13 మంది సిబ్బందిని నియమించుకున్నారు. అలానే తెల్లాపూర్ మున్సిపాలిటీల్లోనూ ఇదే పరిస్థితి. 11 గ్రామాలతో పాటు 60పైచిలుకు కాలనీలు ఉండగా, ఇన్‌చార్జి టీపీవో కింద పనిచేయడానికి కొత్తగా చేరిన గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, బిల్‌కలెక్టర్‌లను వినియోగిస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి


ఎల్లయ్య మృతదేహం

హత్నూర, మే 2 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం దౌల్తాబాద్ గ్రామ శివారులో జరిగింది. పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం.. హత్నూర మండలం గుండ్లమాచూనూర్ గ్రామానికి చెందిన జక్కుల ఎల్లయ్య(65) పని నిమిత్తం గురువారం ఉదయం ఇంటి నుంచి దౌల్తాబాద్‌కు వెళ్లాడు. రాత్రి అయినా తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు ఆందోళన చెందారు. శుక్రవారం ఉదయం దౌల్తాబాద్ శివారులోని ఓ వెంచర్‌లో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆధార్ కార్డు ఆధారంగా గుండ్లమాచునూర్ గ్రామానికి చెందిన జక్కుల ఎల్లయ్యగా గుర్తించి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. అతని ఒంటిపై ఉన్న వెండి, రింగులు నడుము వెండి గొలుసులు కనిపించకపోవడంతో ఎవరో హతమార్చి ఉంటారని కుటుంబీకులు అనుమానించారు. కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై సుభాష్ తెలిపారు.


ద్విచక్రవాహనాన్ని దగ్ధం చేసిన దుండగులు

దుబ్బాక, మే 2 (ఆంధ్రజ్యోతి): దుబ్బాక మున్సిపల్ చెల్లాపూర్ వార్డులో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్రవాహనాన్ని దగ్ధం చేసినట్లు దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపారు. పట్టణానికి చెందిన రాళ్లపేట శివదినేష్ తన టీవీఎస్ జూపిటర్ వాహనాన్ని గురువారం రాత్రి రోజువారిగానే తన ఇంటిముందు నిలిపి ఉంచారు. శుక్రవారం తెల్లవారుజామున ఒక్కసారిగా శబ్దం రావడంతో లేచి చూసేసరికి ద్విచక్రవాహనానికి నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. వాహనం పూర్తిగా దగ్ధం అయింది. గుర్తుతెలియని వ్యక్తులు తన వాహనాన్ని కావాలనే దగ్ధం చేశారని ఆరోపిస్తు, బాధితుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపారు.

మృతుడి వివరాలు లభ్యం

వెల్దుర్తి, మే 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ధర్మారం అడవిలో దొరికిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వివరాలు శుక్రవారం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మాసాయిపేటకు చెందిన రాజుల ఎల్లయ్యగా పోలీసులు నిర్ధారించారు. మృతుడు తూప్రాన్‌కు చెందిన ఓ పండ్ల వ్యాపారి వద్ద పని చేస్తున్నాడు. ఆ వ్యాపారి ఎల్లయ్యను వెల్దుర్తి మండలంలోని కుకునూర్‌లోని ఓ మామిడి తోటలో కాపలాగా ఉంచినట్లు పోలీసులు నిర్ధారించారు. వడదెబ్బ కారణంగా ఎల్లయ్య మృతిచెంది ఉంటాడని భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి క్రాస్ రోడ్
11.00,2.30,6.00,9.15

SVC సంగీత 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.15.9.15
SVC యాదగిరి - సంతోష్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ 70 ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.30,8.30,8.30,8.30, 11.25,2.15,5.10,8.05,11.05 బిగ్ స్క్రీన్: 8.30,11.45,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,10.00,10.15,1.00, 1.25,4.05,4.30,7.00, 7.25,7.45,10.35,10.50
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.50,10.10,1.25,4.40, 7.00,7.55,10.15,11.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.30,10.00,10.40,12.45, 1.15,1.55,7.15,7.30,7.45, 10.30,10.45
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 9.30,10.00,11.20,12.45, 1.15,4.00,4.30,7.15,7.45,10.30
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 9.30,10.00,11.00,1.00, 1.15,3.40,4.30,6.45, 7.45,10.40
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,11.00,12.50,1.15 4.30,6.55,7.45,10.10,11.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,11.10,1.05,4.25, 7.45,8.00,11.05
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఏషియన్ ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
షాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20,1.30,4.20,4.40, 7.50,11.00
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.20,1.30,4.10,4.40, 7.50,11.00
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.20,1.30,4.10,4.40, 7.50,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.00,1.10,4.20,4.40, 7.30,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

SUPER HIT నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.15,2.15,6.15,9.15
మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

2nd BLOCKBUSTER WEEK



అర్జున్ 70 - కూకట్‌పల్లి (సోమవారం నుండి) 11.00,2.00,6.00,9.00
DEEPA ARTS

ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల
"మెగాస్టార్ చిరంజీవి" నటించిన అలనాటి మేటి క్లాసిక్ చిత్రం
"జగదేక వీరుడు అతిలోక సుందరి" మరల మీ ముందుకు



సంధ్య 70- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00am
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 8.00am
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00am
GLOBAL CINEMAS RELEASE



SANDHYA 70MM 4K DOLBY ATMOS - RTC X ROADS

PRASADS MULTIPLEX- NTR GARDENS |AMB CINEMAS -GACHIBOWLI
PVR - INOX CINEMAS: - IRRUM MANZIL - KHAIRTABAD | NEXUS MALL - KUKATPALLY | INORBIT MALL - MADHAPUR | PRESTON PRIME - GACHIBOWLI | ICON - HITECH CITY | R.K.COMPLEX - BANJARAHILLS | PLAY HOUSE HYDERABAD NEXT GALLERIA - PUNJAGUTTA | HYDERABAD NEXT GALLERIA - MOOSRAMBAGH | CENTRAL MALL - PUNJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | ATRIUM MALL- GACHIBOWLI | GVK MALL - BANJARAHILLS | MAHESHWARI PARMESHWARI MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE - KAVADIGUDA | MIRAJ CINEMAS : SHALINI SHIVANI - DILSUKHNAGAR | JP CINEMAS - CHANDANAGAR | CENTRALMALL - BALANAGAR | CINETOWN - MIYAPUR | RAGHAVENDRA - MALKAJGIRI | CINEPOLIS: MANTRA MALL - ATTAPUR | LULU MALL - KUKATPALLY | SUDHA - SHALIBANDA | DSL MALL - UPPAL | CCPL - MALKAJGIRI | TNR NORTH CITY - KOMPALLY |
ASIAN CINEMAS: CINESQUARE - UPPAL | RADHIKA - KAPRA | M CUBE MALL - ATTAPUR | MJR SQUARE - NARAPALLY | SHIVAGANGA - DILSUKHNAGAR | CINEPLANET - KOMPALLY | LAXMIKALA CINEPRIDE - MOOSAPET | SHA SHEHANSHA - HMT ROAD CHINTAL | GPR - KUKATPALLY | CINEMART - R.C.PURAM | ASR SWAPNA - KATEDAN | MUKTA A2 SENSATION - KHAIRTABAD | TIVOLI CINEMAS - SEC'BAD | CINETOWN INDRA / NAGENDRA - MIYAPUR | PLATINUM MOVIE TIME - GACHIBOWLI | PLATINUM MOVIE TIME - AMEERPET | MOVIEMAX AMR MALL - MOULALI | MOVIETIME CINEMAS SKYMALL - ERRAGADDA X ROADS | APARNA- NALLAGANDLA | AAA CINEMAS - AMEERPET | BVK VIJAYALAXMI - L.B.NAGAR

IN CINEMAS NOW



MUKTA A2 CINEMAS — RAMAKRISHNA 35 MM -NTR Estate, JN Road, Abids : 11.30 am, 2.30, 6.00 & 9.00 pm
PRASADS — NTR Gardens : 11.45 am, 2.35, 5.25, 8.15 & 11.05
AMB — Capital Mall, Gachibowli : 10.25 am, 1.30, 4.05, 4.30, 7.45 & 10.05
AAA — Ameerpet : 10.25 am, 1.30, 4.05, 7.45 & 10.05 pm
APARNA CINEMA Nallagandla 10.45 am, 1.45,4.45, 7.50 & 10.55 pm.
PVR — Central Mall - Punjagutta : 10.00 am,1.05, 4.00, 7.30 & 11.10 pm | Inorbit Mall - Cyberabad : 10.00 am, 1.00, 4.00, 7.00 & 10.00 pm | Sujana Forum - Kukatpally : 10.20 am, 1.20, 4.20, 7.20 & 10.20 pm | Icon Hitech - Madhapur : 10.45 am, 1.45, 4.10, 7.30 & 11.10 pm | Next Galaria L & T Mall : 10.45 am, 1.45, 4.10, 7.30 & 11.10 pm | Icon - Irrum Manzil : 10.30 am, 1.30, 4.30, 7.30 & 10.30 pm | Moosaram Bagh : 11.00, 2.00, 5.00, 8.00 & 11.00 pm | RK Mall - Banjara Hill : 10.15 am, 4.40 & 11.00 pm | Preston Mall - Gachibowli : 10.10 am, 4.35, 7.45 & 11.00 pm | Atrium Mall - Gachibowli : 10.00 am, 1.35, 4.25, 8.00 & 10.50 pm | Prism Mall - Gachibowli : 10.10 am, 4.35, 7.45 & 11.00 pm.
INOX — GVK One - Banjara Hills : 10.00 am, 1.35, 4.30, 7.30, 8.00 & 10.50 pm | MP Mall - Kachiguda : 10.15, 11.00 am,1.15, 4.30, 7.30 & 10.30 pm | GSM Mall - Miyapur : 10.00, 11.00 am, 2.00, 5.00, 8.00 & 11.00 pm | Sattva Necklace - Kavadiguda : 10.40 am, 1.40, 4.40, 7.40, 10.10 & 10.40 pm | Ashoka One Mall - Kukatpally : 10.15 am, 1.15,4.30, 7.40& 10.40 pm
cinépolis — Manjeera Mall / Lulu Mall -Kukatpally : 10.30 am, 1.30, 4.30, 7.30 & 10..30 pm | Mantra Mall - Attapur : 10.30 am, 1.30, 4.30, 7.30 & 10.30 pm | CCPL - Malkagiri : 10.30 am, 1.30, 4.30, 7.30 & 10.30 pm | Sudha - Shah Ali Banda : 10.30 am, 1.30, 4.30, 7.30 & 10.30 pm | DSL Mall - Uppal : 10.30 am, 1.30, 4.30, 7.30 & 10.30 pm | TNR - Kompali : 10.30 am, 1.30, 4.30, 7.30 & 10.30 pm.
MOVIETIME — Platinum - Gachibowli : 9.00 am, 1.45, 2.30, 5.20, 8.10 & 11.00 | Sky Mall - Sanath Nagar : 11.00 am, 2.00, 5.00 & 10.00 pm.
MOVIE MAX — AMR - ECIL - Secunderabad : 10.00, 11.00 am, 12.45, 3.30, 4.30, 6.15, 9.00, 10.15 pm.
MIRAJ CINEMAS — Dilsukhnagar : 10.20 am, 4.40, 7.40 & 10.40 pm | Bala Nagar : 10.20 am, 4.40, 7.40 & 10.40 pm | Chandan Nagar : 10.20 am, 4.40, 7.40 & 10.40 pm | Miyapur : 11.10 am, 4.40 & 11.00 pm | Malkajgiri : 10.15 am, 4.40 & 11.00 pm.
ASIAN CINEMAS — CineSquare - Uppal : 10.30 am, 1.35, 4.30, 7.25 & 10.20 pm | Shiv Ganga - Dilsukh Nagar : 1.00 & 9.30 pm | CinePride -Moosapet : 11.00 am, 2.00, 6.00 & 9.00 pm | M Cube Mall - Attapur : 10.30 am, 1.35, 4.30, 7.25 & 10.20 pm | Radhika - Kapra : 1.15, 7.20 & 10.25 pm | Vaishnavi - RC Puram : 10.20 am, 4.40, 7.40 & 10.40 pm | ASR - Swapna - Kathadan : 1.00 & 9.30 pm | Mukta A2 (MJR) - Narapalli : 10.40 am, 4.30, 7.25 & 10.20 pm | Sensation Cinemas - Kairathabad : 3.00 & 9.45 | SHA SHENSHA - Chintal : 1.00 & 9.30 pm | Talluri - ECIL, X Road : 11.15 am, 2.15, 6.15 & 9.15 pm | Nagendra - Karmanghat : 11.15 am, 2.15, 6.15 & 9.15 pm
TIVOLI CINE HOME - Secunderabad : 10.50 am, 1.50, 7.30 & 10.30 pm | CINE PLANET - Kompali : 10.30 am, 1.35, 4.30, 7.25 & 10.20 pm | J PRASAD- Madinaguda : 10.40 am, 1.35, 4.30, 7.25 & 10.20 pm | VENKATRAMANA CINEPLEX - Kachiguda : 2.45 & 9.45 pm | SRI SAI RAJA - Musheerabad : 11.30 am, 2.30, 6.30 & 9.30 pm | METRO THEATRE - Bahadurpura : 11.30 am, 2.30, 6.00 & 9.00 pm | and other cinemas.


దుర్గాభవానీమాత జాతరకు ఏర్పాట్లు పూర్తి

● నాగిరెడ్డిపల్లిలో నేటి నుంచి ఉత్సవాలు


ముస్తాబైన ఆలయం

కోహీర్, మే 2: (ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో 3వ తేదీ నుంచి 6 వరకు మూడు రోజులపాటు శ్రీదుర్గాభవానీమాత జాతర నిర్వహించనున్నారు. మొదటిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. గ్రామ దేవతలకు ఆహుతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 4న అమ్మవారికి అభిషేకం, గ్రామదేవతలకు బోనాల నివేదన, 5న ఉదయం అమ్మవారికి జత్తికడవ సమర్పణ, అమ్మవారి కల్యాణం, భవిష్యవాణి కార్యక్రమాలు కొనసాగుతాయి. 6న పల్లకీ సేవ కార్యక్రమంతో పాటు మహాప్రసాద వితరణతో జాతర ఉత్సవాల ముగుస్తాయి.

లక్ష్మీనారాయణస్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధం


మారేపల్లిలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయం

కొండాపూర్, మే 2 (ఆంధ్రజ్యోతి) : మారేపల్లి లక్ష్మీనారాయణస్వామి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి నాలుగు రోజులపాటు కొనసాగనున్నాయి. సంగారెడ్డి శ్రీ వైకుంఠపురం ఆలయ ప్రధాన అర్చకుడు కందాడై వరదాచార్యుల పర్యవేక్షణలో జరిగే ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. బ్రహ్మోత్సవాలకు వారం ముందు నుంచే భజన సంకీర్తనలు, దేవదేవుళ్ల భక్తి ప్రవచనాలు, ఉపదేశాలు కొనసాగుతున్నాయి. నేడు ఉత్సవమూర్తుల విగ్రహాలను సంగారెడ్డి వైకుంఠపురం నుంచి రథంపై ఊరేగింపుగా మారేపల్లి లక్ష్మీనారాయణ ఆలయం వరకు తీసుకువస్తారు. చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగియనున్నాయి.


డి.ధర్మారం పెద్దచెరువు మినీట్యాంక్‌బండ్

నాడు కళకళ.. నేడు వెలవెల

డి.ధర్మారం పెద్దచెరువు పర్యాటకానికి నిరాదరణ

రెండేళ్ల క్రితం మినీట్యాంక్‌బండ్‌గా కొత్తరూపు

మొదట్లో చిన్నాపెద్ద రాకతో సందడి

ఏడాదిగా చెరువులో వరుస విషాదాలు

దీంతో ఇటువైపు తొంగిచూడని స్థానికులు

రామాయంపేట, మే 2 (ఆంధ్రజ్యోతి) : ఒకప్పుడు ఆహ్లాదాన్ని పంచుతూ కళకళలాడిన చెరువు.. నేడు వెలవెలబోతుంది. వరుస విషాదాలు చోటుచేసుకోవడంతో ఇటువైపు వచ్చే వారే కరువయ్యారు. అదే మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని డి.ధర్మారం పెద్దచెరువు. గ్రామంలో నాలుగువేలకుపైగా జనాభా ఉంది. ఈ గ్రామాన్ని, రద్దీ రహదారిని ఆనుకుని ఉన్న ఈ చెరువును రెండేళ్ల క్రితం రూ.1.50 కోట్లు ఖర్చుచేసి మినీట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దారు. చెరువు కట్ట పొడవునా టైల్స్ పరిచి, చక్కటి ప్లాట్‌ఫామ్‌ను నిర్మించారు. ఒకవైపు వాహనాల రాకపోకలు.. ఆ పక్కనే పార్క్.. ఎదురుగా కిలోమీటర్ మేర ఉన్న చెరువు నీటిని చూస్తూ ఆహ్లాదం ఉట్టిపడేలా దీన్ని తీర్చిదిద్దారు. కట్ట పక్కనే రహదారి, ఆపక్కనే చెట్లు, పొలాలతో ఆహ్లాదాన్ని పంచుతుంటుంది. మొదట్లో సమయం దొరికినప్పుడల్లా గ్రామస్థులు పిల్లలతో కలిసి ఇక్కడికి వచ్చి ఆనందంగా గడిపేవారు. కానీ, ఏడాది నుంచి విషాద ఘటనల నేపథ్యంలో అటు వెళ్లేందుకే ఎవరు ఇష్టపడటం లేదు. దీంతో ఆహ్లాదం పంచే చోటు వెలవెలబోతుంది.


పెద్దచెరువు కట్ట తూముపై నిజాం హయాం నాటి కట్టడం

చెరువులో ఏడుగురి మరణం

డి.ధర్మారం పెద్దచెరువులో ఏడాది క్రితం గ్రామానికి చెందిన యువకుడు మల్లంగారి ప్రశాంత్‌రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పిదప ఇద్దరు పిల్లలున్న గొల్ల కళ్యాణి (25) చెరువులోకి దూకి చనిపోయింది. గతేడాది మే 31న అమ్మమ్మ ఇంటికి వచ్చిన మాసానుపల్లి సరిత(25) చెరువులో శవమై తేలింది. అత్తింటివారు హత్య చేసి పడవేశారంటూ అప్పట్లో కుటుంబీకులు ఆరోపించారు. తదుపరి యువకులు బండారి యాదగౌడ్, సాజీద్ బలవన్మరణానికి పాల్పడ్డారు. గత డిసెంబర్ 30న నక్కని స్వామిదాస్(20) బంధువుల కర్మకాండకు వచ్చి స్నానానికి దిగి గల్లంతై చనిపోయాడు. చివరగా జనవరిలో నక్కని ఎల్లవ్వ అనే వృద్ధురాలు ఆత్మహత్యకు ఒడిగట్టింది. గ్రామం ఆనుకునే ఇంతటి పెద్ద చెరువు ఉండటం.. ఈ చెరువులో ప్రాణాలను పోగొట్టుకోవడంతో గ్రామస్థులు ఇటువైపు చూడడం లేదు. ఇంతగా నిధులు వెచ్చించి పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దుకున్న చెరువు మండలంలో ఇదొక్కటే. రహదారిపై వెళ్లే ప్రయాణికులను సైతం కనువిందు చేసే చెరువు వైపు ప్రస్తుతం చూసేవారే కరువయ్యారు. నిధులు వెచ్చించి చెరువుకు పర్యాటక రూపును ఇవ్వగా నిరాదరణకు గురవుతున్నది. పోలీసులు, పెద్దలు అపోహలను తొలగించి, చైతన్యవంతం చేయాల్సిన అవసరముంది.

చెరువు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి



చెరువు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. రద్దీ రహదారిపై ఉన్నందున ఇతర ప్రాంతాల వారు ఇక్కడ అఘాయిత్యాలకు పాల్పడి చెరువులో పడేసే వీలు కూడా ఉంది. అంతేకాదు రాత్రిపూట పోలీసుల గస్తీ ఏర్పాటు చేయాలి. ఆత్మహత్య ఘటనలు పునరావృతమవకుండా పోలీసులు గ్రామస్థులకు కౌన్సెలింగ్ ఇవ్వాలి.

\- ముస్కుల సుధాకర్‌రెడ్డి

పిల్లలతో సరదాగా గడపాలి



సీఎస్ఆర్, ఇతర నిధులతో పెద్దచెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దడంతో కొత్తరూపును సంతరించుకున్నది. విషాదాలు చోటుచేసుకోవడం దురదృష్టకరం. భయపడకుండా గ్రామస్థులు పిల్లలతో సరదాగా గడపాలి. చెరువు వద్ద ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా గ్రామపెద్దలు గ్రామస్థులతో చర్చించాలి.

\- మహేందర్, పంచాయతీ సెక్రెటరీ

ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి

● మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

● కేంద్ర ప్రభుత్వానికి మంజీరా రచయితల సంఘం సూచన


మాట్లాడుతున్న మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు

సిద్దిపేట కల్చరల్, మే 2 (ఆంధ్రజ్యోతి) : ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర ప్రభుత్వం చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బస్తర్, అబూజ్‌మడ్, తెలంగాణలోని సరిహద్దు దండకారణ్యం ప్రాంతాల్లో కొనసాగిస్తున్న మిలిటరీ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేయాలని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు, కవులు, రచయితలు కోరారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంజీరా రచయితల సంఘం(మరసం) అధ్యక్షుడు, జిల్లా వర్కింగ్ జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు కె.రంగాచార్య మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ఈ ఆపరేషన్‌తో అమాయక ఆదివాసీ, గిరిజన ప్రజలు మరణిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. ఇది ఆదివాసుల జీవించేహక్కును కాలరాయడమే అవుతుందని వాపోయారు. ప్రైవేట్ కంపెనీలతో ఎంవోయూలు కుదుర్చుకున్న కేంద్ర ప్రభుత్వం తమ సంపద తమకు కావాలని పోరాడుతున్న ఆదివాసులపై యుద్ధం ప్రకటించిందని ఆరోపించారు. విదేశీ శక్తులపై పోరాడాల్సిన సైనికుల్ని దేశ సంపదను రక్షించడానికి ప్రయత్నిస్తున్న ఆదివాసీలు, మావోయిస్టులపైకి కేంద్ర ప్రభుత్వం ఉసిగొలపడమేమిటని ప్రశ్నించారు. అప్పటి యూపీఏ ప్రభుత్వం సాగించిన గ్రీన్ హంట్ ఆపరేషన్ అయినా, ఇప్పటి ఎన్డీఏ ఆపరేషన్ కగార్ అయినా రెండూ ఒకే లక్ష్యంతో చేస్తున్న ఆపరేషన్ లేనని వారు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని మరసం తరపున కోరారు. ఈ కార్యక్రమంలో మరసం ఉపాధ్యక్షుడు అలాజ్‌పూర్ శ్రీనివాస్, మరసం ప్రతినిధులు నందిని భగవాన్‌రెడ్డి, తోట అశోక్, మామిండ్ల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కథలు జనజీవితం నుంచే పుడతాయి

● వెన్నెల సాహితీ వార్షికోత్సవంలో రచయిత శిరంశెట్టి


కొమురవెల్లి అంజయ్యకి ప్రదానం చేస్తున్న జీవన సాఫల్య పురస్కారం

సిద్దిపేట కల్చరల్, మే 2 (ఆంధ్రజ్యోతి) : కథలు జన జీవితం నుంచే పుడుతాయని, రచయితలు ప్రజల జీవితాలను పరిశీలిస్తూ ఉండాలని ప్రముఖ కథా, నవలా రచయిత శిరంశెట్టి కాంతారావు అన్నారు. సిద్దిపేట శివానుభవ మండపంలో మేడే సందర్భంగా శుక్రవారం వెన్నెల సాహితీ సంగమం వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్కపెల్లి యాదగిరి, వంగర నరసింహారెడ్డి, కొండి మల్లారెడ్డి రచించిన మూడు పాయలు కథా సంకలనాన్ని ఆవిష్కరించారు. అనంతరం కాంతారావు మాట్లాడుతూ వెలుగులోకి రాని జీవిత విధానాలు చాలా ఉంటాయని, క్షేత్రస్థాయికి వెళ్లి సాదకబాధకాలను అడిగి తెలుసుకోవాలని, అలా రాసిన కథలనే పాఠకులు ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలోనే సీనియర్ పాత్రికేయులు, కవి రచయిత కొమురవెల్లి అంజయ్యకి జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయుడిగా కవిగా రచయితగా సామాజిక సేవకుడిగా వారు అందించిన సేవలను వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు తమ కవితలను వినిపించారు.


విద్యా శాఖ సమీక్షలో మాట్లాడుతున్న మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ విద్య

ఉత్తీర్ణులైన విద్యార్థులు పైతరగతుల్లో ప్రవేశం పొందేలా చర్యలు చేపట్టాలి

ఒక్క విద్యార్థి డ్రాపౌట్ కాకుండా చూడాలి

మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ అర్బన్, మే 2 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. కలెక్టరేట్‌లో ఎంఈవో, జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా ఎంఈవోలకు శుభాకాంక్షలు తెలిపారు. పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్‌లో, ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులను డిగ్రీలో ప్రవేశం పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్‌లో మెరుగైన విద్యకు పలు సలహాలు, సూచనలు అందించారు. జిల్లా సంక్షేమశాఖ ద్వారా అంగన్‌వాడీ టీచర్లు పది పాసైన విద్యార్థులు ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలన్నారు. ఏ ఒక్క విద్యార్థి డ్రాపౌట్ కాకుండా చూడాలన్నారు. ఉన్నత చదువులు చదివి భావి భారత పౌరులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నోడల్ అధికారి మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు ఫైరింగ్ రేంజ్ కీలకం

ప్రమాదాలు జరగకుండా వినియోగించుకోవాలి : ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి


ఫైరింగ్ చేసిన బుల్లెట్‌ను పరిశీలిస్తున్న ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

చేగుంట, మే 2 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ శాఖకు ఫైరింగ్ రేంజ్ కీలకమైందని, దీనిని నార్సింగ్‌లో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైనదని మల్టీజోనల్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా నార్సింగ్ మండలంలోని అటవీ ప్రాంతం శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ ఫైరింగ్ రేంజ్‌ను శుక్రవారం ఐజీ కలెక్టర్ రాహుల్‌రాజ్‌తో కలిసి ప్రారంభించారు. తొలుత ఐజీ, ఎస్పీ, డీఎస్పీ, సీఐ 10 రౌండ్లు ఫైరింగ్ చేశారు. ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా పోలీస్‌లు ఫైరింగ్ రేంజ్ కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఎస్పీ సహకారంతో జిల్లాలోనే ఏర్పాటైందన్నారు. ఫైరింగ్ రేంజ్‌ను ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలతో వినియోగించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రెండు నెలల్లో ఫైరింగ్ రేంజ్ పనులను పూర్తి చేసినందుకు జిల్లా పోలీస్ శాఖను ఐజీ అభినందించారు. అనంతరం ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పోలీస్ ఫైరింగ్ రేంజ్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. కోరిన వెంటనే నార్సింగ్‌లో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించినందుకు కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు పోలీస్ శాఖ తరపున ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాతి గుట్టలతో ఉన్న ఈ ప్రాంతాన్ని సీఎస్ఆర్ ఫండ్, దాతల సహకారంతో 40 రోజుల్లో పనులు పూర్తి చేసిన తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి, రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్‌ను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేందర్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● సంగారెడ్డి, మెదక్ కలెక్టర్లు వల్లూరు క్రాంతి, రాహుల్‌రాజ్ సూచన

మెదక్ కల్చరల్, మే 2 (ఆంధ్రజ్యోతి) : ఎండల తీవ్రత ఎక్కువ నమోదు అవుతున్న దృష్ట్యా ఎండదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంగారెడ్డి, మెదక్ కలెక్టర్లు వల్లూరు క్రాంతి, రాహుల్‌రాజ్ శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో వెల్లడించారు. జిల్లాలో ఎక్కడా కూడా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వైద్యారోగ్య శాఖతో పాటు ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారివారి శాఖల ప్రణాళికలకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయాల్సిన, చేయకూడని పనుల గురించి ప్రజలకు తెలపాలన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాలటించి ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని సూచించారు. ఎండలలో పనిచేయవద్దని తెలిపారు. ఆల్కహాల్, టీ, కాఫీ, స్వీట్స్, చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని, చెప్పులు లేకుండా బయట రావద్దని కోరారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతీ రోజు సరిపడా నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న తెల్లని దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్లేటప్పుడు గొడుగు తీసుకెళ్లాలని, లేదా టోపీ, రూమలు ధరించాలని సూచించారు. ద్విచక్రవాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని పేర్కొన్నారు. అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండిపోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108కు ఫోన్ చేసి చికిత్స తీసుకోవాలని, అవసరమైన మందులు పొందాలని సూచించారు. అన్ని ఆసుపత్రులు, పీహెచ్‌సీల్లో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే వారిని వెంటనే సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించాలని కలెక్టర్లు కోరారు.


మాట్లాడుతున్న సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలి

సంగారెడ్డి రూరల్, మే 2 (ఆంధ్రజ్యోతి): తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటర్ జాబితా నుంచి తొలగించేందుకు ఫామ్ 9, చిరునామా మార్పు, ఫామ్ 8లను పరిశీలించాలని సూచించారు. ఒకే కుటుంబంలో ఉన్నా, ఒకే గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న వారందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

అంగన్‌వాడీల సమస్యలపై సమరశీల పోరాటాలు

సంగారెడ్డి రూరల్, మే 2 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరించడం తగదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ఇవ్వాలని పలుమార్లు ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడి లాంటివి చేసినందుకే సర్కారు దిగివచ్చి మే నెలంతా సెలవులు ప్రకటించిందన్నారు.

కాళ్లకల్‌వాసి సందీప్‌రెడ్డికి డాక్టరేట్


కసిరెడ్డి సందీప్‌రెడ్డి

మనోహరాబాద్ మే 2 (ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని భారతీదాసన్ విశ్వవిద్యాలయం నుంచి మండలంలోని కాళ్లకల్ గ్రామానికి చెందిన కసిరెడ్డి సందీప్‌రెడ్డి డాక్టరేట్ పట్టాను పొందారు. ప్రస్తుతం ఆయన మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో సహాయ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఆయనకు సహచర కళాశాల యజమాన్యం, అధ్యాపకులు అభినందనలు తెలియ జేశారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో మే 14, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / ఇ-వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
279962002211	[illegible]
శాఖ పేరు: [illegible]	
092062016183	పి ప్రణయ్ కుమార్
శాఖ పేరు: గోదావరిఖని	
068262009935	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- ముసారాంబాగ్ రోడ్	
491362000082	వేముల కేశవ కుమార్
శాఖ పేరు: హైదరాబాద్- రామంతపూర్	
412262000996	విజయ కుమార్ ఎల్కల
శాఖ పేరు: హైదరాబాద్- అల్విన్ క్రాస్ రోడ్	
194262001867	విజయ్ రాఘవన్ ఆర్
శాఖ పేరు: హైదరాబాద్- వసంత్ నగర్	
236162001568	కొత్తపల్లి ఆకాష్ మహేష్
శాఖ పేరు: హైదరాబాద్- సైనిక్ పురి	
232162001556	రామోజు సాయి కిరణ్
శాఖ పేరు: హైదరాబాద్- విద్యానగర్	
568462000035	ద్యావనోయిన కనకయ్య
శాఖ పేరు: హైదరాబాద్- బాలాపూర్ క్రాస్ రోడ్	
726962000819	రిషబ్ సింగ్
శాఖ పేరు: హైదరాబాద్- బేగంపేట	
018362012821	శృతి రమ
శాఖ పేరు: హైదరాబాద్- మాదాపూర్	
004062029611	దుర్గేష్ కుమార్ మండల్
శాఖ పేరు: హైదరాబాద్- శేరిలింగంపల్లి	
131762003282	విన్నకోట యశ్వంత్ నాయుడు
శాఖ పేరు: హైదరాబాద్- సుచిత్ర క్రాస్ రోడ్స్	
384562002223	భీరం సతీశ్వర్ రెడ్డి
శాఖ పేరు: ఇబ్రహీంపట్నం	
787462000158	షేక్ మహమ్మద్ రఫీ
787462000163	షేక్ మహమ్మద్ రఫీ
శాఖ పేరు: జనగాం	
070362017675	శివ కుమార్ రాయబరపు
శాఖ పేరు: [illegible]	
131862002426	చంద్రశేఖర్ రెడ్డి అన్నం
శాఖ పేరు: కూకట్‌పల్లి- నిజాంపేట	
180562003262	సందీప్ సరికొండ
శాఖ పేరు: మెదక్	
089062021694	[illegible]
శాఖ పేరు: [illegible]	
220862002161	[illegible]
శాఖ పేరు: [illegible]	
223262002289	బండారి ఎల్లస్వామి
శాఖ పేరు: రామచంద్రాపురం- మెదక్	
279562002571	పి జగదీష్ పట్నాయక్
279562002573	పి జగదీష్ పట్నాయక్
శాఖ పేరు: సికింద్రాబాద్ సింధి కాలనీ	
333462001032	మోహన్‌కుమార్ ధనక
శాఖ పేరు: [illegible]	
030462006271	షేక్ మహమ్మద్ రఫీ
శాఖ పేరు: వికారాబాద్	
395862003742	[illegible]
395862003786	[illegible]
395862003819	నెరిగూడెం మహేష్ రెడ్డి
శాఖ పేరు: వరంగల్	
020162012976	[illegible]
శాఖ పేరు: బెంగళూరు- ఎచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్	
233862001288	వనుమర్తి సాయి వినోద్
శాఖ పేరు: [illegible]	
400162002505	అల్లపర్తి సురేష్ బాబు

తేది: 03.05.2025
ప్రదేశం: హైదరాబాద్, వికారాబాద్, రంగారెడ్డి, హనుమకొండ, జనగాం, మెదక్, పెద్దపల్లి, జగిత్యాల, జోగులాంబ (గద్వాల్), మేడ్చల్- మల్కాజిగిరి, సంగారెడ్డి, వరంగల్

సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఆర్టీవో సేవలందించాలని మంత్రికి వినతి



మంత్రి పొన్నంకు వినతిపత్రం అందజేస్తున్న నర్సారెడ్డి, నాయకులు

తూప్రాన్, మే 2(ఆంధ్రజ్యోతి): తూప్రాన్ పట్టణంలో ఆర్టీవో సేవలు అందజేయాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మెదక్ ఆర్టీవో కార్యాలయం మనోహరాబాద్ మండలం కాళ్లకల్ పరిసర గ్రామాలకు 80 కిలోమీటర్ల దూరమవుతుందని పేర్కొన్నారు. దీంతో వృద్ధులు, రోజువారి కూలీలకు అక్కడికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తూప్రాన్‌లో వారంలో రెండు రోజులు ఆర్టీవో సేవలు అందజేయాలని కోరారు. దీనిపై మంత్రి పొన్నం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మంత్రిని కలిసినవారిలో కాంగ్రెస్ నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, యంజాల విఠల్‌రెడ్డి, వీరబోయిన గోపాల్, మాదంశెట్టి వెంకటేశంగుప్తా, తుమ్మల రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం వీరభద్రస్వామి ఆలయం దేవాదాయశాఖ పరిధిలోకి

- దేవుడి ఆభరణాలు అధికారులకు అప్పగింత



ఆలయ ఆభరణాలను అధికారులకు అప్పగిస్తున్న దృశ్యం

అల్లాదుర్గం, మే2 (ఆంధ్రజ్యోతి): ఎంతో ప్రసిద్ధి గాంచిన అల్లాదుర్గంలోని వీరభద్రస్వామి ఆలయం దేవాదాయశాఖ పరిధిలోకి వెళ్లింది. ఈ నేపథ్యంలో శుక్రవారం దేవుడికి సంబంధించిన ఆభరణాలను దేవాదాయ శాఖ అధికారులకు అప్పగించారు. ఈ ఆలయం దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లడంతో గత ఏడాది నవంబరు 11న ఆలయంలోని హుండీనీ అధికారులు సీజ్ చేశారు. ప్రస్తుత ఆలయ కమిటీ చైర్మన్ రాంగారి శ్రీనివాస్‌గుప్తా చేతుల మీదుగా రూ.3.24 లక్షల విలువ చేసే ఆభరణాలను దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావుకు అప్పగించారు. సీజ్ చేసిన నాటి నుంచి ఆరునెలలకు సంబంధించిన హుండీని లెక్కించగా రూ.2,09,902 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శన



పులిమామిడిలో పథకాలపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

చేగుంట, మే 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు, గంజాయి, డ్రగ్స్ నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, ప్రజాఆరోగ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమ ఆటపాటలతో ద్వారా వివరించారు. కార్యక్రమంలో టీమ్ కోఆర్డినేటర్ శివొల్ల కృష్ణ, ఆస రామారావు, బిట్ల ఎల్లయ్య , జినుక దేవదాస్, కమ్మరి నర్సయ్య, సిద్ధులు, ఎల్లయ్య, శేఖర్, విజయలక్ష్మి, మాధవి, బండారు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ప్రమాద బీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్


చేగుంట, మే 2 (ఆంధ్రజ్యోతి): నార్సింగ్ మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అంజయ్య గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి పార్టీ ప్రమాద బీమా ద్వారా రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కును శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, నర్సంపల్లి గ్రామ అధ్యక్షుడు బాషా నాయక్, చేగుంట సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మంచిగట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల మట్టిని విక్రయించకుండా చూడాలి

కొడిపల్లి, మే 2(ఆంధ్రజ్యోతి): గ్రామ శివారులోని చెరువులో సారవంతమైన నల్ల మట్టిని ఇటుకబట్టీలకు విక్రయించకుండా చూడాలని గ్రామస్థులు కోరారు. ఈ విషయమై శుక్రవారం నీటిపారుదల శాఖ డీఈ జగన్నాథం, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ అంజనేయులుకు విన్నవించారు. చౌదరి చెరువులోని నల్ల మట్టిని కొంత మంది పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని విక్రయిస్తున్నారన్నారు. దీంతో భూగర్భజలాలు అడుగంటిపోవడమే కాకుండా పశువులకు తాగునీరు దొరకని పరిస్థితి నెలకొందన్నారు. మట్టి మాఫియాను ఉక్కుపాదం మోపాలన్నారు. మల్లేశం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

5న భెల్ ఫ్లైఓవర్ ప్రారంభం

- హాజరుకానున్న కేంద్రం మంత్రి నితిన్ గడ్కరీ



వంతెన రోడ్డు పనులు పరిశీలించిన ఎంపీ రఘునందన్‌రావు

రామచంద్రాపురం టౌన్, మే 2 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 5న భెల్ ఫ్లైఓవర్‌ను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించనున్నారని ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రామచంద్రాపురం లింగంపల్లి కూడలిలోని భెల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు హైవే అథారిటి అధికారుల బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం కేంద్ర మంత్రి దిగడానికి ఇక్రిశాట్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్లు నిర్మించే విధంగా కేంద్రం చర్యలు తీసుకుంటోందని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. లింగంపల్లి కూడలి నుంచి జాతీయ రహదారికి అమీన్‌పూర్ శ్రీదేవి రోడ్డును కలపాలని కోరారు. దీనిపై అధికారులు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. ఆక్రమణలు తొలగించాలని ఎంపి అధికారులను కోరారు. కార్యక్రమంలో హైవే అథారిటి రీజినల్ అధికారి కృష్ణప్రసాద్, ఈఈ ధర్మారెడ్డి, దిశ కమిటి జిల్లా సభ్యుడు కాసాల సుధాకర్, రవికుమార్, నర్సింగ్‌గౌడ్, రాముగౌడ్, ఎడ్లరమేష్, ఈర్లరాజు తదితరులు ఉన్నారు.



అందోలు పట్టణంలో రోడ్డు విస్తరణలో తొలగిపోనున్న దుకాణాలు

‘రోడ్డు’న పడతాం

- సంగుపేట-అన్నాసాగర్ రోడ్డు విస్తరణలో తొలగనున్న దుకాణాలు
- ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలంటున్న దుకాణ యజమానులు

జోగిపేట, మే2 (ఆంధ్రజ్యోతి): అందోలు-జోగిపేట జంట పట్టణాల మీదుగా సంగుపేట నుంచి అన్నాసాగర్ వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో అందోలు పట్టణంలోని ప్రధాన రహదారిపై గల దుకాణాలు తొలగించాలని నిర్ణయించారు. రోడ్డును 50 అడుగుల మేర విస్తరించేందుకు మున్సిపల్ అధికారులు ఇప్పటికే మార్కింగ్ చేశారు. ఈ రహదారి పక్కన 30 నుంచి 40 ఏళ్లుగా సుమారు 10 మంది చిరువ్యాపారులు తదితర దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. రోడ్డు విస్తరణ కోసం దుకాణాలు ఖాళీ చేయాలని అధికారులు ఒత్తిడికి గురి చేస్తున్నారని దుకాణాదారులు వాపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడే ఉపాధి పొందుతున్నామని, ఇప్పుడు అర్ధాంతరగా వెళ్లిపొమ్మంటే ఎక్కడి పోవాలని, తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి తమకు ప్రత్యామ్నాయ స్థలాలను చూపాలని బాధితులు వేడుకుంటున్నారు.

వేసవి శిక్షణా శిబిరాలు ప్రారంభం

చిన్నశంకరంపేట/పాపన్నపేట/చేగుంట, మే 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని హైస్కూల్‌లో తహసీల్దార్ మన్నన్, ఎంఈవో పుష్పవేణి, చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి నీరజ యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపులను శుక్రవారం ప్రారంభించారు. అలాగే పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం నాగరాజుతో కలిసి ఎంఈవో ప్రతాప్‌రెడ్డి సమ్మర్ క్యాంపు ప్రారంభించారు. వేసవి సెలవుల్లో విద్యార్థుల కోసం యోగా, కరాటే, కంప్యూటర్, అల్లికలు, క్రీడల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 15 రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరాన్ని ఆరు నుంచి తొమ్మి తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేట : సమ్మర్ క్యాంపులో అధికారులు, విద్యార్థులు

‘కష్టపడి పనిచేస్తేనే ప్రతిఫలం’

జహీరాబాద్, మే 2 (ఆంధ్రజ్యోతి) : కష్టపడి పని చేస్తేనే తగిన ప్రతిఫలం లభిస్తుందని జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జహీరాబాద్ డివిజన్‌పరిధిలోని రాథోడ్ మోతీరాం-జహీరాబాద్, సుభాష్-ఝరాసంగం, బాలకిషన్-చిరాగ్‌పల్లిలకు చెందిన పోలీసులు హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. వారందరికి శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో బ్యాడ్జీలను ధరింపజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా నడుచుకుంటు అధికారులను గౌరవిస్తు, ప్రజలతో కలిసిమెలిసి విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగం ఏదైనా అంకిత భావంతో పని చేస్తే తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ శివలింగం, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



రేగోడ్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ దత్తురెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్

రేగోడ్,మే 2(ఆంధ్రజ్యోతి) : రైతులు జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రేగోడ్ తహసీల్దార్ దత్తురెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్ కోరారు. శుక్రవారం రేగోడ్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. జొన్నలకు క్వింటాలు రూ.3,371 మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జావీద్, పీఏసీఎస్ మాజీ చెర్మన్ శ్యాంరావు కులకర్ణి, మాజీ జడ్పీటీసీ యాదగిరి, నాయకులు ఫిర్యానాయక్, నర్సింహులు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

- నర్సాపూర్, మే 2(ఆంధ్రజ్యోతి): రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్‌తో కలిసి మండలంలోని బ్రాహ్మణపల్లి, నర్సాపూర్‌లోని కొనుగోలు కేంద్రాన్ని సాయికృష్ణ రైసుమిల్లును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.



నర్సాపూర్‌లో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

నర్సాపూర్, మే 2(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా కులగణన సర్వే చేయాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించడంపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం నర్సాపూర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో బస్టాండు సమీపంలో జాతీయ రహదారిపై ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్ద రమేష్‌గౌడ్, సీనియర్ నాయకుడు దిగంబర్‌రావు, రాంరెడ్డి, నారాయణరెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

- మనోహరాబాద్ మే 2 (ఆంధ్రజ్యోతి): దేశంలో కులగణనకు కేంద్రం నిర్ణయించడంపై హర్షిస్తూ మనోహరాబాద్ మండలం కాళ్లకల్ చివరస్తా వద్ద మండల బీజేపీ నాయకులు మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్, వెంకటేష్‌గౌడ్, నరేందర్‌చారి, మల్లేష్, గోపాల్, కృష్ణ, మల్లేష్, నాగేందర్ పాల్గొన్నారు.

పోరాట ఫలితమే కేంద్రం కులగణన

- ఓబీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండు

సంగారెడ్డి రూరల్, మే 2 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్తంగా కులగణన జరపాలని పోరాడిన ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం కులగణన చేసేందుకు నిర్ణయించిందని ఓబీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపల్లి పాండు అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు, మహిళలు ఏకమై పోరాడారని గుర్తు చేశారు. సంగారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బీసీ యువత జిల్లా అధ్యక్షుడు రమేష్‌కుమార్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జగదీష్, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య, బీసీ యువత సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు బాలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : ఎమ్మెల్సీ



జిన్నారం, మే 2 (ఆంధ్రజ్యోతి): జిన్నారంలో ఇటీవల శివాలయం విగ్రహం ఘటనలో చోటు చేసుకున్న అల్లర్ల కేసులో అరెస్టు అయిన బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, హిందూ వాహిని మండల నాయకులు రవి, ఆనంద్, శ్రీనివాస్‌యాదవ్ కలిసి వెళ్లి వారిని పరామర్శించారు. కేసు విషయంలో బీజేపీ తరపున న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు.

రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం



జహీరాబాద్, మే 2 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ సూచనలతో తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగిరెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని సుభాష్ గంజ్ చౌరస్తా వద్ద రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, నరేష్, కిరణ్‌కుమార్, రాఘవేందర్, విష్ణువర్ధన్‌రెడ్డి, రాహుల్‌స్వామి, మల్లికార్జున్, ప్రతాప్‌రెడ్డి, జహీర్ అరబ్బీ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

- జిల్లా పర్యవేక్షణ అధికారి డా.శిరీష

మనోహరాబాద్ మే 2 (ఆంధ్రజ్యోతి): పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పర్యవేక్షణ అధికారి శిరీష అన్నారు. శుక్రవారం పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో భాగంగా మనోహరాబాద్ మండలంలోని శ్రీ వాసుగోధం గోశాలలో ఆవులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి లక్ష్మి, సిబ్బంది రవి, రాజిరెడ్డి, కృష్ణ కుమార్, గోపాల మిత్రలు రామస్వామి, శేఖర్, చిరంజీవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తాత్కాలిక పీహెచ్‌సీని ప్రారంభిస్తున్న అంజయ్య, గాయత్రిదేవి

మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, డీఎం అండ్ హెచ్‌వో గాయత్రి దేవి

మునిపల్లి, మే2 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ టి.అంజయ్య, జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి అన్నారు. మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలో రూ.2.45 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న పీహెచ్‌సీ భవనం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇది అందుబాటులోకి వచ్చేంతవరకు గ్రామంలోని రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక పీహెచ్‌సీ సెంటర్‌ను శుక్రవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సునంద, డీఐవో మనోహర్ రెడ్డి, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో డాక్టర్ హరినందన్ రావు, వైద్యాధికారులు రవి, సంధ్యారాణి, పీఏసీఎస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, పీహెచ్ఎన్ చంద్రభాను, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఏపీవో యాదగిరి, పంచాయతీ కార్యదర్శి సంతోషమ్మ, నాయకులు నాగేష్, మక్సూద్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బీదర్‌లో బేరం

(5వపేజీ తరువాయి)

చేయడమేకాకుండా రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. నిత్యం వందల లారీల్లో ఇసుక తరలిస్తున్నారు. ఒక లారీకి రూ.50వేల చొప్పున అక్రమార్కులు నిత్యం లక్షలు సంపాదిస్తున్నారు. అక్రమ సంపాదనలో రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్, పోలీస్, ఆర్టీఏ తదితర శాఖలకు వాటాలు పంచుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ దందాలో రాజకీయ నేతల ప్రమేయం కూడా ఉందని చర్చ జరుగుతోంది. బహిరంగంగా దందా జరుగుతున్నా మొక్కుబడి చర్యలే తప్ప కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

కార్మికుడి అదృశ్యం



భగవత్(ఫైల్)

తూప్రాన్, మే 2 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ కార్మికుడు అదృశ్యమైన సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ మండలం నర్సంపల్లి శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ శివానందం కథనం ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కొంపెల్లికి చెందిన పసుపులేటి సుబ్రమణి తూప్రాన్ మండలం నర్సంపల్లి శివారులో ఫాంహౌజ్ నిర్మాణానికి బీసీఐఎం కంపెనీకి అప్పగించారు. ఈ కంపెనీ తరఫున పనులు చేసేందుకు బీహార్ రాష్ట్రానికి చెందిన భనరాసి భగవత్ (39) ఇక్కడకు వచ్చాడు. గురువారం సాయంత్రం కల్లు తాగేందుకు నర్సంపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి రాలేదు. బంధుమిత్రుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం సుబ్రమణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

చిలప్‌చెడ్, మే 2(ఆంధ్రజ్యోతి): మంజీరా నదిలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండలం పరిధిలోని చిట్కుల్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చండూరు గ్రామానికి చెందిన గడ్డమీది నవీన్(28) కొడిపల్లి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో డెలివరి బాయ్ పనిచేస్తున్నాడు. కుటుంబ సమస్యలు పెరగడంతోపాటు అతడి భార్య శ్రీవాణి కేన్సర్‌తో బాధపడుతున్నది. దీంతో మనస్తాపానికి గురైన అతడు శుక్రవారం సాయంత్రం చిట్కుల్ శివారులోని చాముండేశ్వరి ఆలయ సమీపంలోని వంతెన పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని గజ ఈత గాళ్ల సాయంతో మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అమర్‌నాథ్ యాత్రికులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు

సంగారెడ్డి అర్బన్, మే 2(ఆంధ్రజ్యోతి) : అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే వారికి సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. ఆర్ఎంవో డా.రవికుమార్, మరో ఇద్దరు డాక్టర్ల నేతృత్వంలోని కమిటీ సభ్యులు భక్తులను ప్రత్యక్షంగా పరిశీలించి మెడికల్ టెస్టులు నిర్వహించి ప్రత్యేక ప్రొఫార్మాతో కూడిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ అందజేస్తున్నారు. ఇప్పటివరకు 63 మందికి జారీ చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.జి.అనీల్‌కుమార్ తెలిపారు. అన్ని పని దినాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైనవారు ఆస్పత్రిలోని ఆర్ఎంవో గదిలో సంప్రదించాలని సూపరింటెండెంట్ పేర్కొన్నారు.

ఉచిత ‘పాలీసెట్’ శిక్షణ

సంగారెడ్డి రూరల్, మే 2 (ఆంధ్రజ్యోతి) : పాలీసెట్-2025కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జానకిదేవి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులై పాలీసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నవారు అర్హులని తెలిపారు. శిక్షణను ఈ నెల 5న ప్రారంభిస్తామని, ఆసక్తి కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు 8008449859 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

రేపు జీపీవోలకు శిక్షణ

సంగారెడ్డి రూరల్, మే 2 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ అధికారి (జీపీవో) ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న వీఆర్‌వో, వీఆర్ఏలకు ఒక రోజు శిక్షణ ఇవ్వనున్నట్లు మాజీ వీఆర్‌వో సత్యానారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 338 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారికి ఈ నెల 4న సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టడి సర్కిల్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తారన్నారు. జీపీవోల విధి విధానాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ల నియామకం

సంగారెడ్డి అర్బన్, మే 2(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి, అందోల్, నారాయణఖేడ్, పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్లను నియమించినట్లు జిల్లా అధ్యక్షురాలు గోదావరిఅంజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీ-1 అధ్యక్షుడిగా కసిని శ్రీనివాస్, సంగారెడ్డి మున్సిపాలిటీ-2 అధ్యక్షుడిగా దోమల విజయ్‌కుమార్, కంది మండల అధ్యక్షుడిగా గిరిధర్, పుల్కల్-నవీన్, మునిపల్లి-ఉపేందర్, అల్లాదుర్గం-భాస్కర్‌రెడ్డి, అందోల్-జోగిపేట-మహేష్కర్ పావని, రేగోడు-సంగమేశ్వర్, టేక్మాల్-శంకర్, నారాయణఖేడ్-కుర్మ దశరథ్, కల్హేర్-అనీల్‌రెడ్డి, సిర్గాపూర్-శంకర్‌రావు పాటిల్, నిజాంపేట-బబ్యానాయక్, కంగ్టి-సచిన్‌స్వామి, నాగల్‌గిద్ద-రాజశేకర్‌పాటిల్, మనూర్-చంద్రకళ, శంకరంపేట-ఎ -శ్రావణ్‌కుమార్, పటాన్‌చెరు-వీరేశం నియమితులయ్యారు. ఇక జిల్లా కౌన్సిల్ మెంబర్లుగా శివంగుల నాగరాజు, బాలమురళి, సదానందచారీ, జయరాంరెడ్డి, సుమన్, కృష్ణ, శివశంకర్, సతీశ్‌గౌడ్, సిద్ది రాములు, అశోక్‌గౌడ్, రాజు, రాజ్‌కుమార్, హన్మండ్లు, మధు, రాజేశ్‌జైస్వాల్, ఈశ్వరప్ప, అనిల్‌కుమార్, రాజిరెడ్డిలు నియమితులయ్యారు.

దరఖాస్తుల ఆహ్వానం

తూప్రాన్, మే 2(ఆంధ్రజ్యోతి): తూప్రాన్ పట్టణ పరిధి అల్లాపూర్ శివారులో టోల్‌ప్లాజా వద్దగల తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తారాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు తెలుగు, హిందీ, ఇంగ్లిష్, మ్యాథ్స్ బయోసైన్స్, ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీ, సోషల్ స్టడీస్ సబ్జెక్టులను ఇంగ్లిష్ మీడియంలో బోధన చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈనెల 20లోపు డిగ్రీ, బీఎడ్ ద్వితీయ శ్రేణి ఉత్తీర్ణత, పీజీ, బీఎడ్ ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 99515 11272 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

పొలాల్లోకి వృథాగా మిషన్ భగీరథ నీరు



మునిపల్లి, మే2 (ఆంధ్రజ్యోతి) : పైపులైన్ లీకవ్వడంతో మిషన్ భగీరథ నీరంతా వృథా అయ్యింది. సింగూరు ప్రాజెక్టు నుంచి బుదేరా పంప్‌హౌస్‌కు వెళ్తున్న మిషన్ భగీరథ మెయిన్ పైపు లైన్ (సింగూరు రోడ్డు) మునిపల్లి గ్రామ శివారులో శుక్రవారం లీకైంది. దీంతో నీరు పొలాల్లోకి వరదగా పారింది.

ఆస్పత్రి కార్మికులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సంగారెడ్డి అర్బన్, మే 2(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కార్మికులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని జీజీహెచ్‌లో శుక్రవారం దాడికి నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుడైన కార్మికుడితో పాటు మరో మహిళ కార్మికురాలిపై రెండు రోజుల క్రితం పేషెంట్లు చేసిన దాడిని ఖండిస్తున్నామన్నారు. నాయకులు శోభ, రమాదేవి, శారద, రమేశ్, శ్రీనివాస్, మల్లమ్మ, యాదగిరి, రమేశ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.